# నాస్తి (న+అస్తి)

## - వెల్చేరు చంద్రశేఖర్



(ప్రారంభం)

### భూతం

ఓ పూనకంతో చేతిలో ఆయధం వుపయోగిస్తున్నా...ఎవర్ని?ఎందుకు? ఏమిటి? అన్న విచక్షణ మొదట్లోవుండేది. ఈ యుద్ధం మొదలవక ముందు వుండేది. ఇపుడది లేదు. ఈ వేడి, వాడి చప్పబడకుండా ఆవేశంతగ్గకుండా...ముందుకి దూసుకుపోతున్నా..మెళ్ళో రుద్రాక్ష అటు ఇటు ఎగురుతోంది. ఆయుధపు తళతళలు..శబ్దాలు వినిపిస్తున్నా.., అరుపులు హాహాకారాలముందు వెలవెలబోతున్నాయి. అప్పుడప్పుడు హరహరమహదేవ్ అంటూ హూంకారం వినబడితే...హాహతవిధి అన్న అరపు దాన్నితినేస్తోంది.

ఏమిటి విచిత్రం నేనెవర్ని?ఎందుకిలా చేస్తున్నాను? ఎవర్ని చంపుతున్నా? ఎవడు వాడు ఎందుకిలా ఎదిరిస్తున్నాడు?వాడు ఎవరికోసమో? దేనికోసమో? పోరాడుతున్నాను. కానీ నాలాంటిఅనేకవేలమంది విజేతలమీద ఆధారపడివుంది. విజయం!!!

విజయం ఎవరిది?... ఎందుకు విజయం?ఇవన్నీ పోరుమొదలయినప్పుడు మదిలోలేవు పోరాడాలి. ఆఖరి రక్తబిందువు వరకూ పోరాడాలి. భండనంలో కసి క్రూరత్వం కోపం పగ..రగిలితే...కయ్యం కదనంగా మారుతుంది కదనంలో కచ్చిపుడుతుంది. ఆకచ్చితో ఎదుర్కొంటాం... కలయబడతాం... భంగపరుస్తాం.. మర్దిస్తాం... చంపుతాం..వీటన్నింటివెనక ఎవరున్నారు. మనంఎందుకిలాచెయ్యాలి? అన్న ఆలోచనేలేదు. ఎదురుగా ఎవడో శత్రువుగా...మనకి నచ్చనివాడుగా మనం వొప్పనివాడుగా..మనకి ప్రతి కూలుడు..కంటకుడు..ప్రత్యర్ధి.. విరోధి..వాడ్ని మననివ్వకోడదు చంపేయాలి. చేతిలో ఆయుధం విచిత్రమైన పోకడలు పోయింది. ఎదుటివాడి హాహాకారం తర్వాత నెత్తుటిమడుగులో మూలిగిముగిసిపోయిన వాడి జీవితం!ఎందుకిలా?

వాడూ మనిషే బావున్నాడు. వాడితో బంధుత్వం నెరిపితే వాడు బంధువు,శత్రుత్వం నెరిపితే..పగవాడు..అహితుడు..చంపు..మట్టుపెట్టు తర్వాత అక్కడితో అయిపోయిందా.. లేదే మరో శత్రువుని వెదుక్కోవాలి!

ఈ వున్మాదంలో మరో శత్రువుని వెదుక్కోనక్కరలేదు. వాడు మనవాడే కావచ్చు... పరాయివాడే కావచ్చు..చంపాలి అన్న పిచ్చిలో పడిపోతాం... హింస పిచ్చి!

అయితే ఇలా ఎన్నాళ్ళు ఎందుకీ ఆరాటం...ఎందుకీ పోరాటం?అలుపెరుగని పోరాటం..సెదతీరని క్లేశం..బెరుకులేని బిరుసుదనం..ఎక్కడవెదికి చూసినా కంపితమేగాని అనుకంప(దయ)లేదే...జాలి చూపమే. అయితే ఇదంతా ఎవరి కోసం.. ఎవరికోసమో

సంగ్రామం మొదలుపెట్టక ముందే నిర్ణయం అయిపోయింది. ఇపుడీ ఆలోచనకి..అర్ధంలేదు. తనచేతనైనది...చేస్తున్నాడు...చేతిలో వున్నది వుపయోగిస్తున్నాడు.

ఆ క్షణంలో...రెప్పపాటుకాలంలో వెన్నులోంచి గుండెల్లోకి ఆయుధం దిగింది!

నివ్వెరపాటు క్షణకాలం స్ధంబించిన కాలం..చీకట్లు కమ్మినలోకం..వొరిగిపోయినదేహం ఎవరూ పట్టించుకోలేదు. దేహాన్ని తొక్కేస్తున్నారు. తప్పించేస్తున్నారు. కాల్చేసారు..ఎవరో ఏడ్చారు...కనబడని దేహంగురించి..,ఎందుకేడ్చారు? తెలియడం లేదు.

ఏదో జ్ఞానం నుండి విముక్తి.... పూర్తిగా తెలియకపోలేదు. తెలియడమూ లేదు. చాలా శక్తి మాత్రం వుంది.ఆశక్తికి రూపం లేదు. కల్పన చెయ్యాలి. రూపకల్పన జరగాలి.ఎలా జరుగుతుంది. కల్పన చెయ్యడానికి జ్ఞానం వుంది.కాని అదేమిటో మరుగున పడ్డట్టుంది. ఆశక్తి ఏమిటో తెలియకుండా కల్పన చెయ్యడం ఎలా జరుగుతుంది. ఈశక్తి నాదికాదు. శక్తికి స్వేచ్ఛవుందా?సంకల్పంవుంది. స్వేచ్ఛలేదు. లేక స్వేచ్ఛపాలు తక్కువగావుంది.స్వేచ్ఛలేని శక్తి దేనికి కట్టుబడింది...విధికి...!

ఏమిటి విధి? విధి బలీయంగా వుంది. శక్తిని ఎక్కడికో నెట్టుతోంది. అందుకే శక్తికి స్వేచ్ఛనశిస్తోంది. విధి ఎందుకింత బలంగావుంది. కాలం గడిచిన కొద్దీ తహతహఎక్కువ అవుతోంది. విధి బలంగా తయారవడానికి కారణం ఏమిటి? శక్తికి మరుపు ఎందుకొచ్చింది? విధి తనపని తను చేస్తోందా.

మహాశక్తి నుండి శక్తి విడిపడి రూపం చెందుతోంది. ఎందుకు విడిపడ్డానన్న జ్ఞానం ఎక్కడో తెలుస్తోంది. రూపాంతరం చెందడం లేదు. రూపం సంతరించుకోంటోంది. ఓహో ఇది నా రూపం! నేను...,అన్న రూపానికి., ప్రక్రుతికి ఏదో అంతరం.

మహాశక్తిని వదిలేస్తున్నా తప్పుచేస్తున్నా ఒప్పుమహాశక్తితో మమేకం అయివుండడమే! కానీ విధిబలీయం... కుదరడం లేదు. నాకు తప్పొప్పులు తెలుస్తున్నాయి. బుద్ధి ఏర్పడుతోంది. అయినా శక్తిని పరిమితం చేసుకు, విధికిలోబడి,సంస్కారవంతమైన బుద్ధిని వదలి,ఇచ్ఛాశక్తి ప్రకటించా, కదలిక ఏర్పడింది. ఏదో కదిల్చా ఏమిటి పంచభౌతిక శరీరం! అప్పుడే జన్మకల్పన జరగాలి. పుట్టాలి.

మరోజన్మఎక్కడ. నీ తీరని కోర్కెలు, నీ కర్మ నిర్వహణకి వీలైన,లేదా అవసరం అయిన గర్భం వెదుక్కో....,నాకవసరమైన గర్భం ఏది?తెలిసింది. నే గర్భంలో కదిలానని..అమ్మకి నిద్రచెడింది.

ఎన్నోప్రశ్నలు అన్నింటికీ సమాధానాలు.....

"ఎవరు నువ్వు?"

"ఆత్మను...!"

"మరీ రూపం ఏమిటి?"

"పంచభౌతిక శరీరం...!"

"ఈ గర్భంలోనే ఎందుకు?"

"పూర్వజన్మ వాసన....!"

"గర్భాన్ని నువ్వేఎంచుకున్నావా?"

"లేదు విధి నన్ను ఈ గర్భంలోకి నెట్టింది..!"

"తప్పు విధి నిన్నీ గర్భం నెట్టవలసిన అవసరం ఏముంది.?"

"పూర్వజన్మవాసన...!"

"పూర్వజన్మ సుకృతం కాదా...!"

"సుక్రుతమోదుష్కృతమో నాకెలా తెలుస్తుంది?"

"ఏం ఎందుకు తెలీదు?"

"మరుపు బలంగా వుంటోంది...!"

"మరుపా?"

"అవును చాలా మందికి ఈ జన్మలోనే అల్జిమర్స్ వస్తోంది కదా భౌతికదేహం తోనే ఆత్మస్థాయికి చేరుకుంటున్నారన్నమాట...!"

"అలాగే అనిపిస్తోంది...!"

"నీ శక్తివంతమైన ఆత్మ సంస్కారవంతమైన బుద్ధికన్నా దిగజారి...నీ మానసిక వ్యాపారం ఎప్పుడు మొదలవుతుందో, ఆనాటినుండి నీవు కర్మఠివి.నీకొత్త ప్రయాణం మొదలవుతుంది."

"ఎందుకింత భేదభావన?"

"ఇది భేదభావన కాదు ప్రకృతి ధర్మం కర్మ అనుభవించక తప్పదు."

"ఏకర్మ అనుభవం లోకి వస్తుంది? నిత్యం కర్మ చేస్తున్నాగా... కాదు గతంలో కర్మ చెయ్యడానికి నీలో తపన వుంది. ఫలితం పొందలేదు."

"ఇప్పుడు తపన వుండదా?"

"తపన వుంటుంది... ఫలితం పొందుతావు కానీ..."

"కానీ...?"

"ఫలితం వుండదు..,"

"ఫలితం పొందడానికి..ఫలితం ఉండడానికి తేడా..?"

"ఈ జన్మ సంస్కారం వల్ల అలా ఫలితం వుండనట్టు అనిపిస్తుంది..!,"

"అదేమిటి?"

"నీకర్మ పరిపక్వానికి తగ్గటు నీవో గర్భం వెతుక్కు జన్మిస్తున్నావు."

"ఏగర్భంలో పుడతానో ఎవరు నిర్ణయిస్తారు.?"

"ఏగర్భంలోనో అంటే?"

"బుద్ధిజీవుల గర్భంలోనా శ్రమజీవులగర్భంలోనా సేవాజీవుల గర్భంలోనా?"

"శ్రమజీవులలో.... సేవాజీవులలో.... బుద్ధివుండదా?"

"అయితే నాప్రశ్న ఇలావేస్తా బుద్ధిని మాత్రమే వుపయోగించే జీవులగానా? శ్రమమాత్రమే వుపయోగించే జీవులగానా? సేవమాత్రమే చేసే జీవులగానా?"

నీవు చాలాభ్రమలో వున్నావు. సృష్టిఎప్పుడూ అలా వుండదు. నీ అవకాశం కొద్దీ ఏదో ఏర్పాటు...చేసుకుని... అదేనిజం అనే వూబిలో కూరుకు పోయావు. బుద్ధిజీవులలో పుట్టినంతమాత్రాన బుద్ధివుండకపోవచ్చు... వాడు శ్రమజీవిగానే బతకవచ్చు... పుట్టుకతో వాడికర్మ నిర్ణయింపబడదు. వాడు బుద్ధిజీవులలో పుట్టడం శ్రమజీవిగా బతకడం వాడి పూర్వజన్మ వాసన ఫలితం. శ్రమజీవులు బుద్ధిజీవిని తమలో వొకడుగాచేర్చుకోలేకపోడం మనుషులు కృత్రిమత్వానికి నిదర్శం.అలాగే శ్రమజీవిగా పుట్టి లేదా సేవాజీవిగా బుద్ధిజీవిగా జీవితాన్ని గడుపుతూ

శ్రమజీవుల లేదా సేవాజీవుల, ఇడెంటింటీని వదిలి పెట్టలేకపోడం వారి కుత్రిమత్వం,కానీ లోకం బుద్దిజీవిని,బుద్దిజీవిగానూ,శ్రమజీవిని శ్రమజీవిగానూ సేవాజీవిని, సేవాజీవిగానూ, గుర్తిస్తాయి. మిగతావి అన్నీ కృతకం! కృత్రిమం!.

నాకర్ధం కాలేదు. బౌద్ధికమైన ఆలోచన అంటే ఏమిటి? శ్రమఅంటే ఏమిటి? సేవఅంటే ఏమిటి? వీటిని నిర్వచించు.

సేవచేసేవాడు ఎందుకు సేవచెయ్యాలి. అన్న ఆలోచన చేస్తే... శ్రమ చేసేవాడు ఎందుకుశ్రమచెయ్యాలి అని ఆలోచిస్తేబుద్ధిజీవి నా బుద్ధిఇతరులకి ఎందుకు వుపయోగపడాలి. అనుకోడంతో స్వార్ధం, సంఘర్షణ ఏర్పడచ్చు, విచిత్రమైన విషయం ఏమిటంటే ఈ సంఘర్షణ రాజకీయలబ్ధికి వాడుకోడం ద్వారా అన్ని సమస్యలు బయలుదేరుతాయి. అదితప్పుదు.

ఇక్కడే మిగతా ఆలోచనా విధానాలకి, తాత్వికాలకి ఈ దేశపు ఆలోచనా తాత్వికవిధానానికి తేడా! ఎన్ని తాత్వికవిధానాలు అప్పుతెచ్చుకున్నా, అవి అప్పుగానే మిగిలాయి. కానీ ఇక్కడ మౌలిక మూలాల్ని ఛేదించలేక పోయాయి. సేవచేసేవాడు, బుద్ధి వుపయోగిస్తాడు. నేనెందుకు సేవచేయ్యాలి. అన్న ఆలోచనవస్తే అది తిరుగుబాటు. తిరుగుబాటు చెయ్యాలా?వద్దా? తిరుగుబాటుకి, నాయకుడు కావాలి.ఆ నాయకుడు యెప్పుడూ బుద్దిజీవే!

వీటి నుండి స్వేచ్ఛ వుండదా?

మరణం వొక అద్భుతమైన స్వేచ్ఛ...!

అంటే?

సమయం, ఉనికి రెండూ మాయలే... ఇవి రెండూ మనిషి ఆలోచనా శక్తికి అందవు... నిర్వికల్ప కలయిక ఇందులో నువ్వు వుండవు...!

వున్నావా..? లేదా? అన్న ప్రశ్న వుండదు. వికల్పిస్తున్నావు... మాయలో పడుతున్నావు.

నీ వెందుకు మరుగున పడుతున్నావు.

నీవు లోకంలో పడుతున్నావు. అందుకే...

లోకంలో పడ్డవేమిటి?

నీవు పుడుతున్నావు. నీకో పేరుంది.

పేరా .....!

అవును ..చిరంజీవి,,.

(కొనసాగింపు వచ్చేసంచికలో)

Post your comments